File No.WDS-SRD0BLV/1/2020-SA-DW-WG

ఎ 1/263/2020 (e 1828197)

నోటిఫికేషన్ నెం:1/2020-21, తేది : 20 - 03 - 2021

**విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన – పశ్చిమగోదావరి జిల్లా 2020-21**

వివిధ శాఖలలో బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగ విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) నుండి ఈ క్రింద తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వ్ చేయబడిన 6 బ్యాక్ లాగ్ పోస్టులకై దరఖాస్తులు ఆహ్వానించడమైనది. దరఖాస్తు చివరి తేది : 06 -04- 2021 సాయంత్రం 5-00 గం.ల లోపు. దరఖాస్తు చేసే నాటికి అభ్యర్ధి వయస్సు 18 సంవత్సరముల పైబడి తేది: 31-03-2021 నాటికి 52 (42 +10) సంవత్సరములు దాటి ఉండరాదు (G.O.Ms.No.: 52, Dt: 17-06-2020 of the General Administration (SER.A) Dept).

| క్రమ సంఖ్య | పోస్టుల వివరములు | విద్యార్హత | రిజర్వ్ చేయబడిన కేటగిరి | |
|---|---|---|---|---|
| 1 | జూనియర్ స్టెనో | ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు టైపు రైటింగ్ తెలుగు మరియు ఇంగ్లీషు హైయ్యర్ గ్రేడుల యందు మరియు షార్ట్ హ్యాండ్ ఇంగ్లీషు హైయ్యర్ గ్రేడుల యందు ఉత్తీర్ణత మరియు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము | ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యం కల దివ్యాంగులకు | ఓపెన్ -1 |
| 2 | ఎ.ఎన్.ఎం. | పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిచే నిర్వహించ బడిన మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (స్త్రీ ) కోర్సు నందు ఉత్తీర్ణత మరియు సంబంధిత కౌన్సిల్ నందు పేరు నమోదు | బధిర (మూగ, చెవుడు) లోపం కల దివ్యాంగులకు | స్త్రీ -1 |
| 3 | యం.పి.హెచ్ ఎ. (స్త్రీ) ( ఐ.టి.డి.ఏ. ప్రాంతము యస్.టి. వారికి రిజర్వ్ చేయబడింది) | పదవ తరగతి ఉత్తీర్ణత పాటు 18/24 నెలలు యం.పి.హెచ్.ఎ. (స్త్రీ) కోర్స్ ఆం.ప్ర.ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ నుండి ఉత్తీర్ణత మరియు ఆం.ప్ర. అగ్సిలరీ నర్స్ మరియు మిడ్వైఫరీ మరియు హెల్త్ విజిటర్స్ కౌన్సిల్ నందు నమోదు మరియు ఆం.ప్ర. పారామెడికల్ బోర్డు నందు నమోదు మరియు క్యాంపు లైఫ్ కొరకు ఫిజికల్ ఫిట్నెస్ తో పాటుగా ఐ.టి.డి.ఏ. ప్రాంతము లోకల్ షెడ్యూల్డ్ ట్రైబ్ కుల ధ్రువీకరణ పత్రము | దృష్టి లోపము కల దివ్యాంగులకు | స్త్రీ -1 |
| 4 | వాచ్మెన్ ( ఐ.టి.డి.ఏ. ప్రాంతము యస్.టి. వారికి రిజర్వ్ చేయబడింది) | 5 వ తరగతి ఉత్తీర్ణత మరియు సైకిల్ నడుపుట వచ్చియుండుట తో పాటుగా ఐ.టి.డి.ఏ. ప్రాంతము లోకల్ షెడ్యూల్డ్ ట్రైబ్ కుల ధ్రువీకరణ పత్రము | దృష్టి లోపము కల దివ్యాంగులకు | స్త్రీ -1 |
| 5 | కుక్ ( ఐ.టి.డి.ఏ. ప్రాంతము యస్.టి. వారికి రిజర్వ్ చేయబడింది) | తెలుగు భాష మరియు ఉర్దు లేదా ఇంగ్లీష లేదా హింది భాషలు చదువుట మరియు వ్రాయుటంతో పాటుగా ఐ.టి.డి.ఏ. ప్రాంతము లోకల్ షెడ్యూల్డ్ ట్రైబ్ కుల ధ్రువీకరణ పత్రము | దృష్టి లోపము కల దివ్యాంగులకు | స్త్రీ -1 |
| 6 | కామాటి ( ఐ.టి.డి.ఏ. ప్రాంతము యస్.టి. వారికి రిజర్వ్ చేయబడింది) | తెలుగు భాష మరియు ఉర్దు లేదా ఇంగ్లీష లేదా హింది భాషలు చదువుట మరియు వ్రాయుటంతో పాటుగా ఐ.టి.డి.ఏ. ప్రాంతము లోకల్ షెడ్యూల్డ్ ట్రైబ్ కుల ధ్రువీకరణ పత్రము | దృష్టి లోపము కల దివ్యాంగులకు | స్త్రీ -1 |
| | | మొత్తం: | | 6 |

File No.WDS-SRD0BLV/1/2020-SA-DW-WG

సూచనలు :

| | |
|---|---|
| 1. | దరఖాస్తు చేసే నాటికి అభ్యర్థి వయస్సు 18 సంవత్సరముల పై బడి తేది 31-03-2021 నాటికి 52 (42+10) సంవత్సరములు దాటి ఉండరాదు. |
| 2. | సదరం వైద్య ధ్రువీకరణ పత్రం జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీ చేయబడి శారీరక (చలన)/ దృష్టిలోపం/ ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యం దివ్యాంగులు అయితే కనీస వైకల్యం 40% మరియు బధిర (మూగ, చెవుడు) దివ్యాంగులైతే కనీస వైకల్యం 75% కలిగి ఉండాలి. |
| 3. | క్రమ సంఖ్య (1) నుండి (6) వరకు చూపిన పోస్టులకు ధరఖాస్తు చేయదలచిన వారు (1) సదరం వైద్య ధ్రువీకరణ పత్రము, (2) విద్యార్హత ధ్రువీకరణ పత్రములు, (3) 4 నుండి 10 వ తరగతి వరకు స్టడీ ధ్రువ పత్రములు, (4) ఎంప్లాయి మెంట్ కార్డు, (5) స్థిర నివాస ధ్రువీకరణ పత్రము మరియు (6) పాస్ పోర్ట్ సైజు ఫోటో మొదలగు వాటి ప్రతులపై గెజిటెడ్ అధికారిచే అటేస్ట్ చేయించి www.westgodavari.org వెబ్ సైట్ నందు ధరఖాస్తు చేయవలెను. వెబ్ సైట్ నందు ధరఖాస్తు చేసిన అప్లికేషను ను సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వృద్ధుల సంక్షేమ శాఖ, కలెక్టరేట్ ప్రాంగణము, ఏలూరునకు అందచేయవలయును. |
| 4. | అభ్యర్థి నిర్ణీత ధరఖాస్తు తేది: 06 -04 -2021 సాయంత్రం 5-00 గంటలలోగా www.westgodavari.org వెబ్ సైట్ నందు ధరఖాస్తు చేయవలెను. |
| 5. | ఎంపిక విధానము:- క్రమ సంఖ్య (1) నుండి (3) వరకు చూపిన పోస్టులకు నిర్ణ ఇంచిన అకాడెమిక్ విద్యార్హత లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయమడుతుంది మరియు క్రమ సంఖ్య (4) నుండి (6) వరకు చూపిన పోస్టులకు G.O. Ms. No. 31, WD, CW & DW (DW) Dept., Dt:01-12-2009 ప్రకారం ఎంపిక చేయమడుతుంది |
| 6. | జూనియర్ స్టెనో పోస్టులకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఇందులో మెరిట్ లిస్టులోని పై స్థానాలలో ఉన్న అభ్యర్థులకు NIC ద్వారా కంప్యూటర్ టెస్ట్ నిర్వహించబడును. వారు కంప్యూటర్ చేయలేకపోతే మెరిట్ లిస్టులో తర్వాత స్థానం అభ్యర్థికి అవకాశం యివ్వబడుతుంది. |
| 7. | ఏ పోస్టునకు ఎంపిక అయిన అభ్యర్థి అట్టి ఉద్యోగానికి సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించ వలసి ఉంటుంది. విధి నిర్వహణలో వైకల్యము కారణము చూపి విధులు నిర్వహించలేను అనరాదు. |
| 8. | ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్థి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టు లోని తర్వాత అభ్యర్థిని పరిగణ లోనికి తీసుకొనబడుతుంది. |
| 9. | అర్హత లేని మరియు అసంపూర్తి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడవు. |
| 10. | ఈ ప్రకటన లోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు మార్పులు, చేర్పులు లేదా పూర్తి ప్రకటనను రద్దు పరిచే అధికారం జిల్లా కలెక్టర్ వారికి కలదు. |
| 11. | ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన, సూచనలు మరియు ధరఖాస్తు చేసుకొనుటకు www.westgodavari.org వెబ్ సైట్ లో Recruitments నందు SRD-Backlog Vacancies Notification for Differently Abled persons – 2020-21 లో పొందగలరు. |

Signed by Revu Mutyala
Raju, Ias
Date: 20-03-2021 14:25:19
Reason: Approved

జిల్లా కలెక్టర్,
పశ్చిమగోదావరి జిల్లా.